# శ్రీఝాంసింగ్ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాస్థానం

# గుడిమల్కాపూర్ హైదరాబాదు

# క్షేత్ర మహత్యము

రాజపుత్రులు వారి దైవ భక్తి ప్రపత్తులతో హిందుజాతికి ఎంతో సేవ చేసినారు. రాజపుత్రులు రాజవుత్ జమిందారుర్లు శ్రీరాముని భక్తులు ఇటువంటి భక్తిగల రాజపుత్రులు దైవ భక్తిని ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి ఎన్నియో దేవాలయములను నిర్మించి పోశించినారు. రాజపుత్రులు భక్తిశ్రద్ధలతో దైవమును కొలచి వారి అభీష్టమును పొంది విజయములను సాధించి, నిరూపించిన సంఘటనలు ఎన్నియో గలవు. దైవము పై భక్తి దైవానుగ్రహమునకు నిదర్శనము. కజూరాహో వంటి స్థలములు ఎన్నియోగలవు.

ఉత్తర భారత దేశములో యుండబడిన రాజపుత్రులు 17,18 శతాబ్దములోకుటుంబములతో దక్షిణ భారత దేశములోనికి వలస వచ్చి అచ్చటచ్చట స్థిరనివాసము ఏర్పరచుకొని జన స్రవంతిలో కలసి పోయి నివసించ మొదలిడిరి.

ఇటువంటి రాజపూత్ కుటుంబములో ఒకరైన శ్రీజాంసింగ్ గారు నవాబు సికిందరు III హైదరాబాద్ గారి పాలనలో అశ్వదళాదిపతిగా 1803 నుండి 1829 వరకు వనిచేసిరి. వీరు సుమారు కీ॥శ॥1810 హిందువుల మతపరి రక్షణకు హిందువుల ఏకీకరణకు, గుడిమల్కాపురములో శ్రీ ఆలవేలు మంగ, ఆదిలక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహములతో సువిశాలమైన ప్రాకారమండపము కలసి యుండునటుల నిర్మాణము గావించిరి. దీనినే శ్రీఝాంసింగ్ బాలాజి వెంకటేశ్వర స్వామి అందురు. అందువలన ఈ దేవలయము, ప్రసిద్ధిగాంచినది.

శ్రీ ఝాంసింగ్ గుఱ్ఱముల కొనుట గురించి ఇచ్చిన ధనముతో దేవాలయము నిర్మాణము చేపట్టినారన్న నిరాధారమైన, వదంతులు నమ్మి నైజాము నవాబు సికిందర్‌జా శ్రీ ఝాంసింగ్ కు శిక్ష విధించెను. కాని నైజాము నవాబు ప్రధాన మంత్రి రాజా చందూలాల్ జోక్యము మేరకు దేవాలయము అతి సమిపములో ఒక మసీదు ఝాంసింగ్‌చే నిర్మాణము చేయుటకు ఆదేశించి విధించిన శిక్షను రద్దు చేసెను. శ్రీఝాంసింగ్‌ను వ్యవస్థాపకులుగా గుర్తించి ఒక శాసనము అప్పటి ప్రభుత్వము జారిచేసినారు.

శ్రీ ఝాంసింగ్ గారు గుఱ్ఱముల ఖరీదు గురించి మాలేగాం వెళ్ళెను. మార్గ మధ్యములో స్వప్నములో దైవసాక్షాత్కారము పొంది తిరిగి హైదరాబాదు, గుడిమల్కాపూర్ చేరి విశాలమైన ఆలయమును తన స్వంత ఖర్చుతో నిర్మించినారు.

శ్రీ ఝాంసింగ్ గారు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము గుఱ్ఱము మూతుల చిహ్నములు కలిగి యుండునటుల నిర్మాణము చేసి, రాజు మెప్పు పొందెను. దేవాలయము నిత్య విధి ధూప దీప నైవేద్యముల గురించి మెదక్ జిల్లా లింగాపూర్ గ్రామమును ధానముగా ఫరోమానా జారి చేసెను.

ఈ దేవాలయమలో ప్రధాన దేవుడు శ్రీ అలివేలు మంగ ఆదిలక్ష్మీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారు మంచి బలమైన నల్లరవుతు తో చెక్కబడిన అందమైన విగ్రాహములు. శ్రీ స్వామి వారి ప్రాకార మండపంలో సర్వమత సహనము, పాటించుటకు గాను, శ్రీ మహాదేవ ఆలయము, వేణు గోపాల స్వాము ఆలయము, నవగ్రహ ఆలయములను కట్టించెను.

ఈ దేవాలయము పాంచారాత్ర ఆగుమ శాస్త్రమునకు లోబడి హిందూసాంప్రదాయం ప్రకారము నిర్మాణము చేయబడినది, మరియు దక్షిణ శ్రీరంగం, కంచి, తిరుపతి దేవాలయములలో గల సాంప్రదాయము ప్రకారము ఉత్సవములు నడచు చాలా పురాతనమైన దేవాలయము. ఈ దేవాలయము ముందు అందమైన సాంప్రదాయ విగ్రహములు కలిగిన రాజగోపురము చూచు వారిని ఎంతో కనుల విందు చేయును.

ఈ దేవాలయములో దీపస్థంభము, ధ్వజస్థంభము జంట నగారాలలో ఎక్కడ కూడా నిర్మాణము జరగలేదు. తూర్పున గల ప్రవేశముఖ ద్వారము వద్ద అందమైన గోపురముతో అలంకరించబడినది. రెండు అంతస్థుల నగార్ ఖానా (వాయిద్యములు వాయించు గది), ఎదురుగా నిర్మించబడినది. మధ్యలో పన్నెండు స్థంభములు పై మండపము కలదు. దీనికి ముందు భాగమున గరుడ స్థంభము కలదు. ఇతర దేవతా విగ్రహములు, హనుమంతుని విగ్రహములు కలవు. అలంకార ప్రాయమైన, ఆకర్షణీయముగా వున్న ఝూంసింగ్ , అతని భార్య చిత్రములు తులసి బృందావనంపై ఒక వైపున పూజించుచున్న రీతులలో కలవు. దేవాలయ ముఖ ద్వారములోపల వెలుపల రెండు మంచినీటి భావులు కలవు. వెలుపల వున్న భావిపై గోడపై నల్లని రాతిలో పర్షియన్ భాషలో నాలుగు పద్యములు చేతితో చెక్కబడి యాత్రికులను విశ్రాంతి తీసుకొని, చల్లని నీటితో సేద తీర్చుకోవడానికి ఆహ్వానించు చున్నది. రథశాల ధర్మశాల, అవసాన దశలో వున్నవి. స్థానిక రాజకీయ నాయకుల అండతో భూకబ్జాదారులు ధర్మశాల ఆక్రమించుకున్నారు. దేవాలయానికి కొంచెం దూరములో కళ్యాణ మండపము వున్నది. ఈ స్థలమును అన్యాయముగా కేసులు వేసి తమదిగా వాదించుచున్నారు. దేవాలయమునకు అంకితమైన విలువగల ఆస్తులు పై కోర్టులలో అనేక కేసులు, వ్యాజ్యములు కలవు.

పూజలు , సేవలు ప్రతిరోజు క్రమముగా జరుగుచున్నవి. బ్రహ్మోత్సవం జాతర వైశాఖ మాసములో (మే నెలలో) జరుగును. విగ్రహమును రథములో ఊరేగించి భజనలు, కీర్తనలు, చేసెదరు. విజయ దశమి పండుగను భక్తితోను, ఘనముగా జరుపబడును. దుష్ట గ్రహములు వీడినందుకు గుర్తుగా రావణాసూరుడు, ఇతర రాక్షసులు బొమ్మలను తగుల పెట్టెదరు. ఇటువంటి సందర్భములలో ప్రజలు విశేషముగా సందర్శించెదరు.

ఈ క్రింది పూజలు క్రమము తప్పకుండా జరుపబడును.

1. అర్చన
2. అభిషేకము
3. రుద్రాభిషేకము
4. నవగ్రహపూజ
5. స్వామివారి కళ్యాణము
6. వాహన పూజ
7. శాశ్వత పూజ
8. నిత్య అర్చన, ఒక సంవత్సరము
9. సహస్రనామార్చన

వ్యవస్థాపకు వంశాకురణ ఈ క్రింద తెలియ చేయబడెను.

శ్రీ ఝూంసింగ్, ఠాకుర్ భభూతీసింగ్, ఠాకుర్ మన్‌సుఖ్‌సింగ్, ఠాకుర్ కేశవ సింగ్, స్వర్గీయ శ్రీమతి రాంప్యారి బాయి, (కేశవ సింగు భార్య), ఠాకుర్ వినయకుమార్ సింగ్, (ప్రస్తుత ట్రస్టీ).

వ్యవస్థాపకుల తరువాత వచ్చినవారికి ప్రభుత్వ సానుభూతి లేకపోవుట, ధీర్గకాలము వారసుల వల్ల

లిటిగేషన్స్ అంతు పట్టని సమస్యలు సంభవించెను. దీని ఫలితముగా దేవాలయము నిర్వహించుట, ఆస్తులను కాపాడుటలో దశాబ్దముల నుండి క్షీణించి పోయినవి. **1948** జాగీర్ రద్దు పరచుట వల్ల ఝూంసింగ్ లింగాపూర్ గ్రామము ప్రభుత్వ పరమైనది. జాగీరు యొక్క తక్కువ ఆదాయము జాగీరుకు రద్దుకు పూర్వము చెల్లించవలసిన పైకము జమ వివరములు లేనందువల్ల చెల్లించబడలేదు. నల్గొండ జిల్లా వడేపల్లి గ్రామములోని భూములు ఆక్రమించిన వారు **1962** నుండి లీజుపైకము చెల్లించలేదు. గుడిమల్కాపూర్ వద్ద స్థలము కూడా అసాంఘీక శక్తులు, రికార్డులు, నాశనము చేసి కండబలముతో ఆక్రమించుకున్నారు. 1976 పట్టణభూమి సీలింగ్ చట్టము ప్రకారము దేవాలయ భూములను మినహయించి దేవాలయము కొరకు ఉపయోగించుటకు సౌకర్యము కలుగ చేయబడినది. దేవాలయ అవసరములకు వినియోగించని యెడల సీలింగ్ చట్టము వర్తించును. ఇందువల్ల దేవాలయము నిర్వహించుటకు, సేవలు చేయుటకు రాబడికి వీలుపడలేదు.

అయినప్పటికి 1989 లో చైర్మన్ కృషివల్ల 22 ఎకరములు దేవాలయ భూమిని ప్రభుత్వము కూరగాయలు ఆధునిక మార్కెట్లు నిర్మించుటకు ప్రభుత్వము వారు సేకరించినారు. దేవాలయ ఖాతాలో భూమి నష్ట పరిహారము జమ చేయబడినది. ఇవి ఎండోమెంట్స్ కమిషనర్ అధీనములో వుండును. ట్రస్టీ సేవలు చేయుచూ దేవాలయ ఆస్తులు రక్షించుటకు మతపరమైన విధులు స్వయముగా నిర్వర్తించవలెను.

ఈ దేవస్థానము 1990లో 6(సి) కేటగిరిలో, దేవదాయ-ధర్మాదాయ శాఖ ఆదినములోనికి వచ్చినది. 1993 సరవత్సరములో 6 (బి) కేటగిరిలో తదుపరి 1997 సంవత్సరములో 6 (ఎ) సుపెరింటెండెంట్ కేటగిరిలో, 1999 సంవత్సరములో 6 (ఎ) అసిస్టెంట్ కమిషనర్ కేడర్‌లో ప్రస్తుతం దేవాలయం కొనసాగుచున్నది.

Assistant Commissioner
& Executive Officer
Sri Jhamsingh Balaji
Venkateshwara Swamy Temple
Gudimalkapur, Hyderabad.